## కనుమురుగు

మండపేట రాజారత్న సెంటర్‌లో గల డ్రైయిన్‌లోని వ్యాధిక తీసేందుకు ఓ కార్మికుడు పీకల్లోతు దిగి పనులు చేస్తున్నారు. అతడికి మరో ఇద్దరు కార్మికులు సాయం చేస్తున్నారు. ఆదునిక కాలంలో సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చినా, ఇంకా ఇలాంటి పనులు మనుషులే చేయించడం దారుణం. పాలకులు తీరుతో మానవత్వం కనుమరుగు అవుతోందనిపిస్తోంది.

– కపిలేశ్వరపురం

## ఆపాద చూడండి

అడ్డతీగల – ఏలేశ్వరం ప్రధాన రోడ్డును వెదురు పొదలు మూసేస్తున్నాయి. రోడ్డు పక్కనే ఉన్న వెదురు పొదలు వాటికి అల్లుకుపోయిన పాదులతో ప్రధాన రోడ్డుపై వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. బొంగారలపాడు సమీపన శివాలయం వద్ద ఇలా వెదురు పొదలు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయి. సంబంధిత అధికారులు కాస్త చూడాలి.

– అడ్డతీగల

## కాళ్ల కింద కరకర



ఆ దారిలో వెళ్తే కాళ్ల కింద కరకరలాడుతోంది. రాజమొమ్మంగి మండలం బూరుగపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా రూ. 2.5 కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు గతంలో మంజూరు అయ్యాయి. కాంట్రాక్టర్ గ్రావెల్, మెటల్ పరిచి, కొంతమేర బిల్లులు తీసుకుని పత్తాలేకుండా పోయారు. దీనిని పూర్తి చేయించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంది.

– రాజమొమ్మంగి

## క్లుప్తంగా

### ఇసుక లారీ ఢీకొని భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

ఘటనా స్థలంలో ఇసుక లారీ, మోటారు సైకిల్

కొత్తపేట: కుమారి పెళ్లి శుభలేఖలు పంచి వస్తున్న దంపతులను ఇసుక లారీ ఢీకొంది. ఈ ఘటనలో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం తామరాడ గ్రామానికి చెందిన దాసిరెడ్డి నాగ వెంకట రామకృష్ణ, ధనలక్ష్మి కుమార్తెకు జూలై ఒకటిన వివాహం నిశ్చయించారు. ఈ నేపథ్యంలో రామకృష్ణ దంపతులు శుభలేఖలు పంచేందుకు మోటార్ సైకిల్‌పై ముమ్మిడివరంలో బంధువుల ఇళ్లకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో కొత్తపేట బోడిపాలెం సమీపానికి వచ్చేసరికి ఎదురుగా ఇసుక లోడుతో వచ్చిన లారీ ఢీకొంది. ఈ ఘటనలో భార్యాభర్తలిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స జరిపి, ఉన్నత వైద్యం కోసం తణుకు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

### ఆటో తిరగబడి డ్రైవర్ మృతి

ఆత్రేయపురం: రోడ్డుకు అడ్డంగా కుక్క రావడంతో ఆటో తిరగబడిన ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. ఆలమూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొండేపూడి లక్ష్మీ గణేష్ (20) మంగళవారం ఆత్రేయపురంలో బంధువుల ఇంటికి పెళ్లి పార్టీకి ఆటోలో వచ్చాడు. పార్టీ ఆనంతరం రాత్రి స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా, ఆత్రేయపురం మెయిన్ రోడ్డులో కుక్క అడ్డుగా వచ్చింది. దాన్ని తప్పించే క్రమంలో డ్రైనేజీలోకి ఆటో తిరగబడింది. ఈ ఘటనలో లక్ష్మీగణేష్ తలకు బలమైన గాయం కావడంతో కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడి సోదరుడు వెంకట నాగ ముని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ హెచ్.ఓ శ్రీనివాస్ తెలిపారు.

### కుటుంబ కలహాలతో భార్యపై చాకుతో దాడి

రాజోలు: మండల కేంద్రమైన రాజోలులో బుధవారం కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై భర్త చాకుతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే.. గ్రామంలోని కుక్కలవారి పేటలో ఓ అద్దె ఇంట్లో తాడి లక్ష్మీదుర్గ, ప్రకాశరావు దంపతులు నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. అలాగే మంగళవారం రాత్రి మరోసారి వాగ్వాదం జరిగి ఘర్షణకు దారి తీసింది. తీవ్ర ఆవేశానికి గురైన భర్త ప్రకాశరావు చాకుతో భార్యపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు రాజోలు ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఘటన అనంతరం ప్రకాశరావు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్టు సమాచారం.

# అరటి గెలచింది!

- మార్కెట్‌లో మంచి ధర
- పది టన్నుల లారీ రూ.1.80 లక్షలు
- ఇతర రాష్ట్రాలకు రోజూ 60 లారీల్లో ఎగుమతులు

పెరవలి: అరటి ధరలో గెలిచిం ది.. రైతుల మోమున 'ధర'హాసం తెప్పించి ది.. ఏడాదిగా కష్టాలు పడుతున్న కర్షకులకు ఊరటనిచ్చింది. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో అరటి దిగుబడి లేకపోవడంతో కలసి వచ్చింది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక తుపాను దెబ్బకు అరటి తోటలు తలలు వాల్చాయి. వీటికి ప్రభుత్వం నుంచి ఎలువంటి సాయం అందకపోవడంతో రైతులు విలవిల్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో కర్పూర అరటికి మంచి డిమాండ్ ఉండడంతో గత నష్టాలను పూడ్చుకొనేందుకు తాపత్రయ పడుతున్నారు. నిన్న, మొన్నటి వరకు 10 టన్నుల లారీ రూ.60 వేల నుంచి రూ.90 వేల ధర పలకగా, ప్రస్తుతం మార్కెట్‌లో రూ.1.80 లక్షలు పలుకుతోంది. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా నుంచి నిత్యం 60 లారీల వరకూ ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు అవుతున్నాయి. దీంతో రైతులు పళ్ళానికి వచ్చిన అరటి గెలలను మార్కెట్‌కు తరలించి, విక్రయిస్తున్నారు.

**7500 హెక్టార్లలో సాగు**

తూర్పుగోదావరి జిల్లాలో అన్ని రకాల అరటి సాగు 7,500 హెక్టార్లలో సాగవుతోంది. ముఖ్యంగా పెరవలి, నిడదవోలు, ఉండ్రాజవరం, నల్లజర్ల, చాగల్లు, కొవ్వూరు, దేవరపల్లి, గోపాలపురం, తాళ్లపూడి, సీతానగరం, రాజానగరం, అనపర్తి మండలాల్లో ఈ సాగు ఎక్కువగా ఉంది. ప్రస్తుతం జిల్లాలో 4 వేల హెక్టార్లలో తోటలు దిగుబడికి వచ్చాయని, కానీ ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు పెరగటంతో ఏమాత్రం వళ్ళానికి వచ్చినా వెంటనే వాటిని కోతలు కోస్తున్నారు. అరటి మార్కెట్‌లో గత ఏడాది జూన్ నుంచి ధరలు పతనం అవుతూ ఉన్నాయి. పది టన్నుల అరటి లారీ రూ.60 వేలకు పడిపోయింది. ప్రస్తుతం కర్పూర అరటి మార్కెట్‌లో రూ.1.80 లక్షలు పలకటంతో రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకూ అరటి తోటల వైపు బస్సెక్కి చూడని వ్యాపారులు, నేడు నేరుగా చేల వద్దకు వెళ్లి అడ్వాన్సులు ఇచ్చి మరీ కొనుగోలు చేస్తున్నారు. అలాగే చెక్కరకేళీ గెల ఒక్కటి రూ.300, ఎర్ర చెక్కరకేళీ గెల ఒకటి రూ.500 పలుకుతుంది.

ఖండవల్లి, ముక్కామలలో లారీలపై అరటి గెలలను ఎగుమతి చేస్తున్న కూలీలు

మార్కెట్‌లో సైకిల్ లోడ్ (6 గెలలు) కర్పూర అయితే నాణ్యతను బట్టి రూ.1,500 నుంచి రూ.1,800, చక్కరకేళీ రూ.2 వేల నుంచి రూ.2400, ఎర్ర చక్కరకేళీ రూ.2,500 నుంచి రూ.3 వేల వరకూ పలుకుతున్నాయి.

**పెరిగిన ఎగుమతులు**

జిల్లాలో అరటి ఎగుమతులు పది రోజులుగా పెరిగాయి. గతంలో ఇతర రాష్ట్రాలైన ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ నుంచి రోజూ 80 నుంచి 100 లారీల సరకు మనకు రావడంతో ఇక్కడి అరటికి తీవ్రంగా దెబ్బతగిలింది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో సరకు లేకపోవడంతో జిల్లా నుంచి రోజూ 60 లారీల సరకు ఎగుమతులు అవుతున్నాయి. దీంతో మన సరకుకు డిమాండ్ రావటంతో అరటి ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

**అన్నవరప్పాడులో అరటి తోట**

**ఉపాధి పొందుతూ..**

జిల్లాలో అరటి సాగును 8 వేల మంది రైతులు చేస్తున్నారు. తోటలకు వెదురు వేసే కూలీలు, గెలలకు అరటి ఆకులు చుట్టే, గెలలను కోసే కూలీలు, అరటి వ్యాపారులు సుమారు 80 వేల మంది వరకూ ఉంటారు. గతంలో మార్కెట్‌లో ధరలు తగ్గటంతో వీరందరికీ ఉపాధి కూడా లేకుండా పోయింది. ఇప్పుడు ధరలు పెరగటంతో రోజుకి కూలి రూ.500 నుంచి రూ.1500 వస్తుందని చెబుతున్నారు.

### ప్రభుత్వ సాయం అందలేదు

గత ఏడాదిగా అరటి ధరలు పతనం కావడంతో తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాం. ఇప్పుడు మార్కెట్ పెరగటంతో ఆ నష్టాలు పూడ్చుకొనే పరిస్థితి వచ్చింది. గత తుపాను సమయంలో ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదు.

– యాతం మల్లికార్జునరావు, రైతు, అన్నవరప్పాడు

### అడ్వాన్సు ఇచ్చి మరీ..

నిన్న మొన్నటి వరకు తోటలు కొనేవారే లేరు. నేడు వ్యాపారులు తోటల వద్దకు వచ్చి అడ్వాన్సు ఇచ్చి మరీ కొనుగోలు చేస్తున్నారు. నిన్నటి వరకు కర్పూర గెల రూ.50 కొనినవారు నేడు రూ.200కు కొంటున్నారు.

– దారువుల్లెడ్డి కృష్ణ, రైతు, అన్నవరప్పాడు

### నష్టాలు పూడ్చుకునేందుకు..

ఈ ఏడాది ప్రారంభంలో ధరలు బాగానే ఉన్నాయి. గత ఏడాది డిసెంబర్ నుంచి ధరలు పెరిగిన్టు పెరిగి ఫిబ్రవరి నుంచి తగ్గిపోయాయి. ప్రస్తుతం ధర పెరగడంతో అరటి సాగు చేస్తున్న రైతులు గత నష్టాలను పూడ్చుకోవటానికి వీలు కలిగింది.

– పెనుమళ్ళు వెంకట గోపాలకృష్ణరాజు, రైతు, ఖండవల్లి

## రత్నగిరిపై అభివృద్ధి పనులకు ఆమోదం

- ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం
- పాల్గొన్న సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు

అన్నవరం: రత్నగిరిపై బుధవారం దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం వైస్చైర్మన్ బచ్చి రోహిత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. దేవస్థానం ఈఓ నల్లం సూర్య చక్రధరరావు, సభ్యులు, ప్రత్యేకాహ్వానితులుగా నియమితులైన మట్టే సత్యప్రసాద్, ఎంఎన్ రెడ్డి, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు. తీర్మానాలు ఇవే..

- దేవస్థానంలో నిర్మిస్తున్న సీతారామ సత్రంలో గతంలో నిర్మాణంచిన 105 గదులకు బదులు 140 గదులు వచ్చేలా ప్లాన్‌లో మార్పులు చేస్తూ సవరించిన అంచనాలను మండలి ఆమోదించింది. ఈ ప్రకారం వ్యయం రూ.11.40 కోట్ల నుంచి రూ.12.40 కోట్లకు పెరిగింది.
- సత్యదేవుని జూనియర్ కళాశాలలో చదువుతున్న 200 మంది, డిగ్రీ కళాశాలలో చదువుతున్న 300 మంది ప్రాంత విద్యార్థులకు దేవస్థానం అన్నదాన పథకం నుంచి మధ్యాహ్న భోజనం అందించేందుకు తీర్మానించారు.
- రత్నగిరి పవర్ హౌస్ నుంచి స్వామి వారి ప్రధానాలయం, పరిసర ప్రదేశాలకు 300 స్క్వేర్ ఎంఎం కేబుల్ అండర్ గ్రౌండ్ కేబుల్, ప్యానల్ బోర్డు ఏర్పాటుకు తక్కువ టెండర్ రూ.20.76 లక్షలను ఆమోదించారు.
- సీతారామ సత్రంలోని గదులోట్ వేయడానికి వంద కొత్త పరుపులు, తలగడలు, ఓల్డ్ సీసీ, న్యూ సీసీ సత్రాలలో సుప్రీం లేదా సీలీ కమల్ మెడల్ కుర్చీల సరఫరాకు రూ.19.80 లక్షలతో రూపొందించిన అంచనాలను ఆమోదించారు. సర్క్యులర్ మండపం, లాకర్యు రూమ్‌లో ఫ్లోరింగ్, ఇతర అభివృద్ధి పనులకు రూ.15 లక్షల వ్యయంతో అంచనాలను ఆమోదించారు.
- సత్యదేవుని ఆలయానికి వెళ్లే భక్తి దర్శనం మెష్ క్యూ లైన్లు స్థానంలో స్టెయిలస్ స్టీల్ క్యూ లైన్లు ఏర్పాటుకు రూ.40 లక్షల వ్యయంతో రూపొందించిన అంచనాలను ఆమోదించారు.
- దేవస్థానం సీఆర్వో ఆఫీసు సమీపంలో గల టాయిలెట్ బ్లాక్‌లో రూ.20.50 లక్షలతో కొత్త టైల్స్, సివిల్ మరమ్మతులు, రంగులు వేయడానికి తీర్మానించారు. భక్తులకు లిఫ్ట్ వద్ద, అన్నప్రసాద భవనం క్యూ లైన్లు వద్ద రూ.6.5 లక్షలు వ్యయంతో పాలి కార్బొనేటెడ్ షెడ్లు వేయనున్నారు.
- పశ్చిమ రాజగోపురం వద్ద గల ఒకటి, రెండు నంబర్ల పూజా ద్రవ్యాలు, ప్యాన్సీ షాపులకు గత వారం జరిగిన వేలం పాటలను రద్దు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఈ షాపులలో మొదటి షాపునకు నెలకు రూ.16.73 లక్షలు, రెండో షాపునకు రూ.18.36 లక్షల వేలం పాట ఖరారైంది. అయితే వీటిలో కొబ్బరికాయ, అరటిపండ్లను ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని ట్రస్ట్‌బోర్డులో చర్చ జరిగింది. ప్రతం సెట్‌లో ఆరు కొబ్బరికాయలు, ఆరు అరటిపండ్లను రూ.180 కు ప్రత్యయించాలని పదేళ్ల క్రితం దేవస్థానం నిర్ణయించింది. అయితే ఇప్పుడు అదే ధరకు విక్రయించడం సాధ్యపడదని కనీసం రూ.250కి విక్రయించేలా రేట్లు పెంచాలని పాటదారులు కోరారు. దీంతో పాటదారులు కోరినట్టు రేటు పెంచి మరలా వేలం నిర్వహించాలని ట్రస్ట్‌బోర్డులో ప్రాథమికంగా నిర్ణయించారు. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని అధికారులు తెలిపారు.
- సత్యదేవుని గోధుమనూక ప్రసాదం తయారీలో వాడే ఆవు నెయ్యిని సరఫరా చేసే కాంట్రాక్టును విజయ డెయిరీ దక్కించుకుంది. జూలై ఒకటో తేదీ నుంచి దేవస్థానానికి ఆవునెయ్యి సరఫరా చేయడానికి టెండర్లు పిలవగా కృష్ణా జిల్లా మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ కో ఆపరేటివ్ సొసైటీ (విజయ డెయిరీ) కిలో రూ.647.89కి కోట్ చేసింది. ప్రస్తుతం నెయ్యి సరఫరా చేస్తున్న సంగం డెయిరీ కేజీ రూ.674కి వేసింది. దీంతో లోయెస్ట్ టెండర్‌దారుగా విజయ డెయిరీ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ మేరకు విజయ డైరీ కి నెయ్యి సరఫరా ఖరారు చేస్తూ ట్రస్ట్‌బోర్డు సమావేశంలో తీర్మానించారు.

సమావేశంలో పాల్గొన్న చైర్మన్ రోహిత్, సభ్యులు

## చిట్టితల్లీ ఎక్కడున్నావ్!

- 19 రోజులైనా లభించని జ్ఞానేశ్వరి ఆచూకీ
- తల్లడిల్లిపోతున్న తల్లిదండ్రులు
- నిలీక్షించి నీరసించిన తల్లి భవాని

తుని రూరల్: ఆయిల్‌పామ్ తోటలో ఆడుకుంటూ అల్లరి చేసే రెండేళ్ల సుంకర జ్ఞానేశ్వరి అదృశ్యమై 19 రోజులైనా ఆచూకీ లభించలేదు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌పీఎఫ్, సబ్‌డివిజన్ పోలీసులు, హనుమాన్ టీం, అటవీ బృందాలు ఆ బాలిక ఆచూకీ కోసం చేసిన గాలింపు చర్యలు జరుపుతున్నా ఫలితం ఉండడం లేదు. కాగా.. చిన్నారి ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తుని మండలం దొండవాక పంచాయతీ శివారు సీహెచ్ అగ్రహారం వద్ద 40 ఎకరాల ఆయిల్‌పామ్ తోట కాపలాదారులు సుంకర గణేష్, భవాని దంపతుల ప్రథమ కుమార్తె జ్ఞానేశ్వరి ఈ నెల ఆరో తేదీన అదృశ్యమైన విషయం తెలిసిందే. అప్పటి నుంచి తోటతో పాటు సమీపంలోని 500 ఎకరాలకు పైగా విస్తరించిన అటవీ ప్రాంతాన్ని, సీహెచ్ అగ్రహారం, అటికెవానిపాలెం గ్రామాల పరిధిలోని పంట భూములు, చెరువులు, సీటీ కుంటలను ఆయా బృందాలు అణువణువునా గాలించాయి. అడవి జంతువుల కదలికలను గుర్తించేందుకు ట్రోన్లు, థర్మల్ స్కానర్లు, నైట్ విజన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాయి. సీహెచ్ అగ్రహారం, దొండవాక, రాపాక, కేట మల్లవరం, డి.పోలవరం గండితో పాటు తుని పట్టణంలో ప్రధాన ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్‌లను సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాయి. అయినప్పటికీ ఇప్పటికీ ఏ ఒక్క ఆధారం లభించలేదు. అటవీ ప్రాంతంలో కూంబింగ్, గాలింపు చర్యలకు తాత్కాలికంగా విరామం ఇచ్చారు.

**నిరీక్షించి నీరసించిన తల్లి**

తప్పిపోయిన కుమార్తె కోసం ఎదురు చూస్తూ తల్లి భవాని నీరసించిపోయింది. ఈ నేపథ్యంలో బుధవారం తుని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టి, తమ కుమార్తె ఆచూకీ కనుగొనాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు వచ్చి ఆందోళనకారులతో మాట్లాడి, ఆందోళన విరమించాలని కోరారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ.. తమ కుమార్తె ఆచూకీ కనుగొనడానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, తమ కుమార్తె ఆచూకీ కనుగొనడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తుని రూరల్ ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం అందించామని, ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నీరసించి మంచాన పడిన జ్ఞానేశ్వరి తల్లి భవాని, ఆవేదనలో తండ్రి గణేష్

నిర్మానుష్యంగా మారిన జ్ఞానేశ్వరి ఇల్లు

వారం మోటారు సైకిల్‌పై ముందు భర్త, వెనుక ఆడపడుచు ఆసరాతో మధ్యలో కూర్చుని తుని ఆస్త్రికి వెళ్లింది. కుమార్తె కనిపించకపోవడంతో బెంగపెట్టుకున్న భవానికి నిద్రాహారాలు లేవని, దీంతో నీరసించి పోయిందని భర్త గణేష్ తెలిపాడు.

**కొనసాగుతున్న దర్యాప్తు**

కాల్ డేటా, సీసీ ఫుటేజ్, ఇతరేతర సాంకేతిక కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నాం. అనుమానితులను విచారిస్తున్నాం. అనుమానిత ఫోన్ నంబర్లు, అటూగా రాకపోకలు సాగించిన వాహనాల కదలికలపై ఆరా తీస్తున్నాం. పెంపుడు కుక్క పోస్ట్ మార్టం నివేదిక రావాల్సి ఉంది. గాలింపు చర్యలు, కూంబింగ్ కొనసాగుతున్నాయి.

– వి.కృష్ణమూరారి, ఎస్పీ, తుని రూరల్

## విద్యార్థినికి అబార్షన్‌పై విచారణ పూర్తి

అమలాపురం టౌన్: అమలాపురంలోని వుమెన్ కేర్ అండ్ జనరల్ హాస్పిటల్ (ప్రైవేటు)లో గత నెల 26వ తేదీన మైనర్ విద్యార్థినికి ఆస్పత్రి వైద్యురాలు (పి.గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు) అబార్షన్ చేసిన ఘటనపై అధికారుల విచారణ పూర్తయింది. డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావు దొర, ఏడీఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.నాగమణి, అమలాపురం ఆర్డీవో జి.మమ్మీ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ భరతలక్ష్మి, రాష్ట్ర బాల హక్కుల కమిషన్ మెంబర్ డాక్టర్ కె.నాగ మానసతో కూడిన కమిటీ ఈ విచారణ చేపట్టింది. దీనిపై నివేదికను కలెక్టర్ మహేష్ కుమార్‌కు అందజేసింది.


సాక్షి క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

■ స్థిరాస్తులపై అన్ని తరగతుల వారికి మార్గాలతో లోన్స్, స్థిరాస్తి లోన్ ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్గిగేజ్ లోన్ ప్రత్యేకంగా Govt. Emp. రిటైర్డ్ పెన్షనర్స్‌కు పర్సనల్ లోన్స్. నో సిబిల్, No IT. ఆయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ఫోన్: 93969 99969

[V- 15483]



బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

ROSARB ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)

5వ అంతస్తు, 36-7-14, కిరందూలు స్ట్రీట్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533101, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 0883-2490509, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.bank.in

**స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన** అనుబంధం IV-A ((రూల్ 6(2) & 8(6) చూడగలరు))

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనలో చదువుచే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -చేలు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది మేమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్ గారి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటర్) స్వాధీనము చేసుకొనబడి మే దిగువ చెప్పుబడిన భాతాలు యొక్క మొత్తములు మనము చేసికొనుటకు సరళ స్థిరాస్తులను "వస్తువు విమ ఉన్నదే ఆదే" "ఆధార ఎమి ఉన్నదో అదే" మరియు "నిర్దిష్ట ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీతలు / జమీదారులు/హామీదారులు/ఋణకారు చేసిన అప్పులు, బకాయిలు/ రికవర్డు ధర/పాడేలు తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంచవలసి మొత్తం మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

| | | |
|---|---|---|
| 1 | ఋణగ్రహీతలు /హామీదారు/ జమీదారులు/ఋణకారులు : 1) శ్రీ గుత్తుల శ్రీను (ఋణగ్రహీత), తండ్రి : పీర్రాజు, 8-5-52, గొల్ల దొంకలవీధి, రామచంద్రపురం, తూర్పు గోదావరి జిల్లా-533255, ఆంధ్రప్రదేశ్. ఖాతా నెం.0607050000102229. మొత్తం బకాయి : రూ.1,32,23,921.48 పై. (తేదీ.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర ఖర్చులు వర్తించు ఎత్తైనా తున్నట్లయితే) 2) శ్రీ గుత్తుల సత్యనారాయణ (ఋణగ్రహీత), తండ్రి : నారాయణమూర్తి, 7-2-29, గుత్తులవారివీధి, రామచంద్రాపురం, తూర్పు గోదావరి-533255, ఆంధ్రప్రదేశ్. ఖాతా నెం.0607050000102230. మొత్తం బకాయి : రూ.1,32,15,295.35 పై. (తేదీ.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర ఖర్చులు వర్తించు ఎత్తైనా తున్నట్లయితే) 3) శ్రీ దుర్గారావు భాగ్యుల పీర వెంకట సుబ్బారావు (హోమీదారు మరియు ఋణ యజమాని), తండ్రి : దుర్గారావు సత్యనారాయణ, 19-1-363/1, లెళ్ళరిల్ల కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533437. |
| | స్థిరాస్తి వివరములు : తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, గండేపల్లి - నూరంపాడు రోడ్డు దగ్గరలో, రంగంపేట గ్రామం & పంచాయితీ పర్వ ఆర్.యస్.నెం.82/1 లోని ఎ.3-51 సెంట్లు (దీనిని వ్యవసాయేతర భూమిగా మార్చబడినది) భాళీ స్థలము. హద్దులు : ఉత్తరం : యం.గోవన్న & ఇతరుల భూమి, దక్షిణం : సి.హెచ్.వెంకన్న & ఇతరుల భూమి, రోడ్డు, తూర్పు : వి.బుద్దులు అప్పారావు సెర్లరాజా గారి భూమి, పడమర : వి.వీర వెంకట లక్ష్మీపతి రావు గారి భూమి. | స్వాధీనం యొక్క స్థితి : భౌతికం |
| | రిజర్వు ధర : రూ.1,09,25,000/- ధరావతు : రూ.10,92,500/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ.25,000/- | |

ఈ వేలం తేది & సమయం : 15-07-2026, సమయం : మధ్యాహ్నం గం. 02-00 ల నుండి సాయంత్రం గం.06-00 ల వరకు వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి ఆన్‌లైన్‌లో బిడ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 14-07-2026, ఉదయం గం.11.00 ల నుండి మధ్యాహ్నం గం.03.00 ల వరకు

అమ్మకం యొక్క నిబంధనల నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ : https://bankofbaroda.bank.in/e-auction మరియు https://baanknet.com లింకేసు చూడగలరు. అస్తి గల రిజిస్ట్రు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.: 75699 61199 నుండి సంప్రదించగలరు.

తేది : 23-06-2026, ప్రదేశం : రాజమండ్రి

సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా


## రత్నగిరిపై శ్రీగోకులానికి మహర్దశ

- రూ.2.50 లక్షలతో పైకప్పు ఏర్పాటుకు చర్యలు
- ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం

సాక్షి ఇంపాక్ట్

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలోని శ్రీగోకులం పైకప్పును రూ.2.50 లక్షలతో పటిష్టంగా ఏర్పాటు చేయాలని దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేశారు. గోకులం పైకప్పుకు రంధ్రాలు ఏర్పడి, వర్షాకి గోవులు తడిసిపోతుండడంతో ఈ నెల 14న సాక్షి దినపత్రికలో శ్రీగోకులం.. అధ్వానం అనే శీర్షికన కథనం వచ్చింది. రెల్లుగడ్డితో వేసిన పైకప్పు నుంచి వర్షం నీరు కారడంతో సన్న గోవులతో పాటు మధ్యలోనే శ్రీకృష్ణుని విగ్రహం కూడా తడిసిపోతున్న వైనాన్ని కథనంలో వివరించారు. దానికి దేవస్థానం అధికారులు స్పందించారు. శ్రీగోకులం పైకప్పుపై వెదురు బాచలు వేసి, వాటిపై వర్షం నీరు దిగువకు కారకుండా టార్పాలిన్ వేసి, ఆపైన రెల్లుగడ్డి, దానిపై జీవ ముక్క తీగను వేయాలని నిర్ణయించారు. ఇలా చేయడం వలన కోతులు శ్రీగోకులం పైకప్పు పైకి వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ఇదే విషయాన్ని బుధవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.